



# RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

ఫిబ్రవరి : 16 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 36



# అందరివాడిని....ఆదరించండి

- ఎలాంటి సమస్య ఉన్న నేనున్నా
- పాత్రికేయుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే అన్నా



అగ్ని న్యూస్,మార్కాపురం: మీ అందరి వాడిని, గత 15 సంవత్సరాల నుంచి గిద్దలూరు రాజకీయాల్లో ఉన్నప్పటికీ, మార్కాపురం ప్రాంత పాత్రికేయులకు సుపరిచితుడనే. వచ్చే ఎన్నికల్లో మార్కాపురం నియోజక వర్గం నుంచి పోటీ చేయాలని సిఎం జగన్ మోహన్ రెడ్డి ఆదేశించారు. మీ ఆదరాభిమానాలు ఉండాలని ఆకాంక్షిస్తున్నాను అని గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త ..2వ పేజీలో

## ఎపిఐఐసి చైర్మన్ జంకె కు అభినందనల వెల్లువ


..2వ పేజీలో

## మాడ వీధులను ముంచెత్తిన అన్నా ఫ్లెక్సీలు

- రథసప్తమి సందర్భంగా ఏర్పాటు



- వైకాపా శ్రేణుల్లో కొత్త జోష్ నింపాయి
- ఫ్లెక్సీలు టాక్ ఆఫ్ ది టౌన్ గా మారాయి.

..2వ పేజీలో

## మొదటి పేజీ తరువాయి

# అందరివాడిని....ఆదరించండి

అన్నా రాంబాబు అన్నారు. గురువారం సాయంత్రం స్థానిక సెవెన్ హిల్స్ హోటల్ లో మార్కాపురం పాత్రికేయులతో,అన్నా రాంబాబు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనం కు మార్కాపురం ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు కాకంరాజు రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ మార్కాపురం నియోజకవర్గం పరిస్థితులు, స్థానికంగా ఉన్న రాజకీయాలు తనకు తెలిసినప్పటికీ, మీ సహకారం ఉండాలని ఆకాంక్షించారు. వార్తలు ఇవ్వడం గురించి మాత్రమే కాకుండా, మీరు నియోజకవర్గ ఓటర్లు గా తనపట్ల అభిమానం చూపించాలని కోరారు. పాత్రికేయులు గా మీ విధి నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు ఉన్నా, వ్యక్తిగతంగా మీ సమస్యలు ఏమైనా, నా అండదండలు ఉంటాయని హామీ ఇచ్చారు. ఆత్మీయ సమావేశానికి వచ్చిన పాత్రికేయులతో వ్యక్తిగతంగా కరచాలనం చేసి, పరిచయం చేసుకుని, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్ లు ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాస్, ఎయంసీ చైర్మన్ షంషీర్ అలీబేగ్ పాల్గొన్నారు.

# ఎన్జీవో నేతల నిరసన ర్యాలీ

అగ్ని న్యూస్, మార్కాపురం

ఏపీ జెఏసి రాష్ట్ర సంఘం పిలుపు మేరకు కార్యాచరణలో భాగంగా మార్కాపురం తాలూకా యూనిట్ ఏపీ జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగులు నిరసన వ్యక్తం చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం డిమాండ్ లతో కూడిన మెమోరాండంను సబ్ కలెక్టర్ ఆఫీస్ లో డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వేణుగోపాల్ కి అందజేశారు. మార్కాపురం తాలూక ఏపీజేఏసీ అధ్యక్షులు డాక్టర్ బి.వి శ్రీనివాస్ శాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆందోళన కార్యక్రమం లో పలు శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.ఎన్జీవో సంఘం రాష్ట్ర సభ్యులు నాగేందర్ రెడ్డి, సెక్రటరీ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి, బాలా విజయ కుమారి, రామచంద్రారెడ్డి, కోశాధికారి రవికిరణ్, జిల్లా ఈసీ మెంబర్లు పద్మనాభరెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ రవిచంద్రబాబు, మెడికల్ డిపార్ట్మెంట్ భగత్, జాయింట్ సెక్రెటరీ సబ్ కలెక్టర్ సిసి సుబ్బారావు, బలరాం, మహిళా ఉద్యోగినులు లక్ష్మి, మునీశ్వరమ్మ, పంచాయతీ కార్యదర్శులు హర్ష, దిలీపు, నారాయణరెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సోషల్ మీడియా వార్!



- టీడీపీ సోషల్ మీడియాపై వైసీపీ సోషల్ మీడియా ఫైర్

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: టీడీపీ సోషల్ మీడియాపై వైసీపీ సోషల్ మీడియా ప్రతినిధులు ఫైర్ అయ్యారు. గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ ఒద్దుల లక్ష్మీ రెడ్డి మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా డబ్బులకు పనిచేస్తుందని, ఐ -టీడీపీ అంటూ చేసే వారి పనితీరు నియోజకవర్గంలో అట్టడుకు చేరిందని, వైసీపీ సోషల్ మీడియాను తట్టుకోలేక ఫేక్ అకౌంట్లు అంటూ ప్రెస్ మీట్ పెట్టడం హాస్యాస్పదమన్నారు. వైసీపీ సోషల్ మీడియా వైకాపా మీద, జగనన్న మీద,వైసీపీ ఇంచార్జ్ చెంద్రశేఖర్ మీద అభిమానంతో పనిచేస్తున్నామన్నారు. వైసీపీ ఇంచార్జ్ చేస్తున్న సేవలను, కార్యక్రమాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తుంటే వాటిని తట్టుకోలేక టీడీపీ సోషల్ మీడియ విలవిల్లాడుతుందన్నారు. రాబోయే రోజుల్లో వైసీపీ ఇంచార్జ్ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి టీడీపీ ఇంచార్జ్ ఎరిక్షన్ బాబును సైతం ఏకిపారేస్తాని కబడ్దార్ అంటూ టీడీపీ సోషల్ మీడియాను హెచ్చరించారు. కార్యక్రమంలో సోషల్ మీడియా ప్రతినిధులు న్యామత్ బేగ్, బ్రహ్మానందరెడ్డి, బెంజిమెన్, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎపిఐఐసి చైర్మన్ జంకె కు అభినందనల వెల్లువ

అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం మాజీ ఎమ్మెల్యే, జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి ని ఎపిఐఐసి చైర్మన్ గా నియమించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జంకె వెంకటరెడ్డి కి ఆత్మీయుల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. గురువారం మార్కాపురం మాజీ ఎయంసీ చైర్మన్ డివి కృష్ణారెడ్డి, త్రిపురాంతకం ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి,వెలిగండ్ల మాజీ జడ్పీటీసీ సురేంద్ర, తర్లుపాడు మాజీ ఎంపీపీ గాయం శ్రీనివాసరెడ్డి, మార్కాపురం నాయకులు కాలం శ్రీనివాసరెడ్డి లు జంకె వెంకటరెడ్డి ని, మార్కాపురం లోని ఆయన స్వగృహం లో కలిసి దుశ్శాలువాలతో, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు.

# మాడ వీధులను ముంచెత్తిన అన్నా ఫ్లెక్సీలు

అగ్ని న్యూస్,మార్కాపురం:నేడు రథసప్తమి.. మార్కాపురం లో రథసప్తమి వేడుకలకు సర్వం సిద్ధం అయింది. తెల్లవారుజామున మొదలు కొని రాత్రి పొద్దు పోయే వరకు సప్త వాహనాలపై శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి భక్తులకు దర్శనమిస్తారు.రథసప్తమి పురస్కరించుకొని అధికార వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. పాత బస్టాండ్ సెంటర్లో గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ సమన్వయ కర్త అన్నా రాంబాబు పేరు తో,భక్తులకు శుభాకాంక్షలు చెపుతూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు టాక్ ఆఫ్ ది టౌన్ గా మారాయి. రహదారి కి ఇరువైపుల ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు వైకాపా శ్రేణుల్లో కొత్త జోష్ నింపాయి. ఫ్లెక్సీలలో మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి ఫోటో, జిల్లా పార్టీ అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి ఫోటో లతో పాటు, ప్రముఖ నాయకులు, స్థానిక నాయకుల ఫోటో లు ఉండడంతో, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కార్యకర్తలు, అభిమానులు సంతోషంగా ఉన్నారు.



# మండల మెడికల్ ఆఫీసర్ గా డాక్టర్ జగదీష్



అగ్ని న్యూస్, పెద్దారవీడు: పెద్దారవీడు మండల ప్రైమరీ హెల్త్ సెంటర్ (పిహెచ్ సి)కు మెడికల్ ఆఫీసర్ గా డాక్టర్ వైవి జగదీష్ బాబు నియమితులయ్యారు. ఈయన విజయవాడ నగర ప్రభుత్వ జనరల్ వైద్యశాల నుండి ఇక్కడకు బదిలీపై వచ్చారు. అలాగే గతంలో కోవిడ్ సమయంలో మార్కాపురం పట్టణంలో కూడా పని చేశారు. ఆ సమయంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కె.రాహుల్ అధ్వర్యంలో డాక్టర్ జగదీష్ రోగులకు ఉత్తమ సేవలను అందించి ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్నారు. జగదీష్ పెద్దారవీడు మెడికల్ ఆఫీసర్గా రావడం పట్ల మండల వాసులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

# రాణా ప్రతాప్ సింగ్ విగ్రహం ఏర్పాటు కు స్థలం కేటాయింపు



అగ్ని న్యూస్, మార్కాపురం: భారతీయ రాజులలో వీరుడు, అగ్రగణ్యుడు శ్రీ మహారాణ ప్రతాప్ సింగ్ విగ్రహం ఏర్పాటు కోసం మునిసిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ స్థలాన్ని కేటాయించారు. బొందిలి కులస్తులు రాణా ప్రతాప్ సింగ్ విగ్రహం ఏర్పాటు కోసం స్థలం ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి స్పందించి ,మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల కు సిఫారసు చేశారు.దీనితో గురువారం జరిగిన మునిసిపల్ సమావేశంలో స్థలం కేటాయిస్తూ తీర్మానం చేశారు. దీనిపై బొందిలి వంశస్థులు ఎమ్మెల్యే కేపీ ని, మునిసిపల్ చైర్మన్ చిర్లంచర్ల ను అభినందించారు.




# నేడు రథసప్తమి..





**- ముస్తాబైన మార్కాపురం**

అగ్ని న్యూస్,మార్కాపురం:నేడు మార్కాపురంలో రథసప్తమి వేడుకలు అట్టహాసంగా నిర్వహించనున్నారు. శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారు తెల్లవారుజామున సూర్యప్రభ వాహనం మొదలుకొని రాత్రి చంద్రప్రభ వాహనం వరకు సప్త వాహనాలపై పురవీధుల్లో భక్తులకు దర్శనమిస్తారు. ఉత్సవ కమిటీ చైర్మన్ యక్కలి కాశీ విశ్వనాథం,ఆలయకమిటీ చైర్మన్ గా ఉన్న రోజుల్లో స్వామివారి రథసప్తమి వేడుకల కోసం రజిత రథాన్ని భక్తుల కానుకలతో, విరాళాలతో తయారు చేయించారు. అప్పటినుండి రథసప్తమివేడుకలు మార్కాపురంలో దేదీప్యమానంగా నిర్వహిస్తూనే ఉన్నారు. పార్టీలకతీతంగా యక్కలి కాశీ విశ్వనాథాన్ని, రథసప్తమి ఉత్సవ కమిటీ చైర్మన్ గా నియమించుకొని,ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు కమిటీని ఏర్పాటు చేశారు.రథసప్తమి వేడుకలకు మార్కాపురం వాసులే కాక చుట్టుపక్కల అనేక గ్రామాల నుండి కూడా భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి వాహన సేవల్లో పాల్గొంటుంటారు. అన్నింటిలో కన్నా సాయంత్రం 6 గంటల తర్వాత వెండి రథంపై చెన్నకేశవుడు పురవీధులలో విహరించే కార్యక్రమం అత్యంత వైభవంగా జరుగుతుంది. ఈ వెండి రథోత్సవాన్ని వీక్షించేందుకు వేలాదిగా భక్తులు తరలి రావడంతో మాడా వీధులన్నీ జనసంద్రంగా మారుతాయి. భక్తుల జయజయ ధ్వానాల నడుమ స్వామి వారు రజిత రథం పై విహరిస్తారు. నేటి రథసప్తమి కార్యక్రమాలకు వచ్చే భక్తుల కోసం దాతలు ముందుకు వచ్చి అల్పాహారము, అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అన్నా రాంబాబు, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి, రథసప్తమి ఉత్సవ కమిటీ చైర్మన్ యక్కలి కాశీ విశ్వనాథం,ఆలయ కమిటీ చైర్మన్ పెనుగొండ కేశవరావు,మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ,ఆలయ కమిటీ ప్రతినిధులు గోపాలుని న హరిహరరావు తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షిస్తారు. అర్చక స్వాములు అప్పనాచార్యులు ఉత్సవమూర్తులను నయనానందకరంగాఅలంకరిస్తారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం జరగకుండా దేవస్థానం ఈవో గొలమారు శ్రీనివాస్ రెడ్డి ఏర్పాట్లు చేస్తుండగా, బందోబస్తు చర్యలను మార్కాపురం డియస్పిబాల సుందర రావు నేతృత్వంలో మార్కాపురం సిఐ ఆవుల వెంకటేశ్వర్లు పర్యవేక్షిస్తున్నారు.

V GROW
DEVELOPERS

రథసప్తమి శుభాకాంక్షలు

సిరి క్షేత్రం



తక్కువ పెట్టుబడి.. ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...

60 ఎకరాల విస్తీర్ణంలో

గజం కేవలం
746/-
రూపాయిలు మాత్రమే

మార్కాపురం మునిసిపాలిటి కి మరియు తర్లుపాడు మండల
కేంద్రానికి చేరువలో ఉన్న ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్

మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822

30 అడుగుల రోడ్లతో, మెరుగైన సదుపాయాలతో, రెండు వైపులా హైవేని
కనెక్ట్ చేసే ఆర్ & బి రోడ్లను కలిగిన ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్.

కంపెని డైరెక్టర్స్: మేడం సత్యనారాయణ,
దొంతిరెడ్డి వెంకటరెడ్డి, జవ్వాజి సాయికృష్ణ

08596 - 223005
8790373006

రథసప్తమి శుభాకాంక్షలు

బాలాజి ఇన్ లాడ్జి


A.C. Dining Hall

మార్కాపురం, ప్రకాశంజిల్లా









శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత
కళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి
బ్రహ్మోత్సవ
ఆహ్వానం
జంకె రామిరెడ్డి నగర్
మార్కాపురం
16-2-2024 అంకురార్పణ
17-2-2024 శేషవాహనోత్సవము
18-2-2024 హనుమంత వాహనము
19-2-2024 శ్రీ వారి బ్రహ్మోత్సవ కళ్యాణము
మరియు గరుడోత్సవము
20-2-2024 శ్రీ వారి రథోత్సవము
21-2-2024 అశ్వవాహనోత్సవము
22-2-2024 ఊంజల్‌సేవ
శ్రీ చక్కా మాలకొండ నరసింహారావు
అధ్యక్షులు
శ్రీ వూటుకూరి రామక్రిష్ణారావు
ప్రధానకార్యదర్శి
శ్రీ పాదర్తి వెంకట శ్రీనివాసులు
కోశాధికారి
బ్రహ్మోత్సవాలలో స్వామి వారిని దర్శించండి ... తరించండి...




మార్కాపురం పట్టణ మరియు
పరిసర ప్రాంత ప్రజానీకానికి
శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామివారి
రథసప్తమి శుభాకాంక్షలు
శ్రీ అన్నా రాంబాబు గారు
శాసనసభ్యులు, గిద్దలూరు
మార్కాపురం నియోజకవర్గ
వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త
YSR జగన్ మోహనం ! రాంబాబు సమ్మోహనం !!

# నేటి నుండి తాటిపర్తి ప్రచారం ప్రారంభం



అగ్ని న్యూస్,ఎర్రగొండపాలెం:నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తాటిపర్తి చంద్రశేఖర్ నేటి నుండి ఎన్నికల ప్రచారకార్యక్రమాలను చేపడతారని వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ కొప్పర్తి చిన్న ఓబుల్ రెడ్డి తెలిపారు. మండలంలోని మిల్లంపల్లి పంచాయతీలో గల మురారి పల్లె నుండి ప్రచార కార్యక్రమాలకు శ్రీకారం చుడతారని ఆయన తెలిపారు. శుక్రవారం సాయంత్రం నుండి నియోజకవర్గంలోని అన్ని మండలాలలోప్రతి గృహాన్ని సందర్శించేలా ఇన్చార్జి రోడ్ మ్యాప్ తయారు చేసుకున్నారని, ముందస్తుగా మిల్లంపల్లి కాశి కుంట తండాలలో కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి వైయస్సార్సీపి శ్రేణులు సిద్ధం కావాలని ఓబులరెడ్డి కోరారు.

# మృతుని కుటుంబానికి అన్నా ఆర్ధిక సహాయం



అగ్ని న్యూస్, మార్కాపురం: మండలం లోని రాయవరం రైల్వేస్టేషన్ వద్ద నివసించే ఓర్సు నరసింహులు (35) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న మృతుని భార్య శివమ్మ కు మార్కాపురం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఇన్చార్జి, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందచేశారు.

---



# నీటి కోసం రాస్తారోకో

అగ్ని న్యూస్, తర్లుపాడు:మార్కాపురం నియోజకవర్గంలో నీటి కష్టాలు ప్రారంభమయ్యాయి.ఇప్పటికే పలు గ్రామాలలో నీళ్ళు లేక కటకటలాడుతున్న గ్రామస్థులు రాస్తారోకో నిర్వహించారు.తర్లుపాడు మండలం మేకలవారిపల్లి వద్ద జాతీయ రహదారిపై గ్రామస్థుల ధర్నా నిర్వహించారు.ఖాళీ బిందెలతో రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.గత పది రోజులుగా నీటికోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన చెందుతున్నారు.ఉన్న ట్యాంకర్లు కూడా ప్రభుత్వం నిలిపివేయడం దారుణమని మండిపడుతున్నారు.

# గోగులదిన్నె లో బాబు ష్యూరిటీ



అగ్ని న్యూస్, మార్కాపురం:మార్కాపురం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి కందుల నారాయణరెడ్డి తనయుడు కందుల విఘ్నేష్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని గోగులదిన్నె గ్రామం లో "భవిష్యత్తుకు గ్యారంటీ"కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ సూపర్సిక్స్ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామానుజుల రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు, నాయకులు జంకె రమణారెడ్డి, కాశిరెడ్డి , బూత్ కమిటీ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట



అగ్ని న్యూస్,మార్కాపురం:పట్టణంలోని హెచ్డిఎఫ్సి బ్యాంకు ఎదురు గా ఉన్న రోడ్ డివైడర్పై మహర్షి వాల్మీకి విగ్రహాన్ని ప్రతిష్టించారు.మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం చైర్మన్ పెనుగొండ కేశవరావు,వాల్మీకి బోయ కార్పోరేషన్ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య మునిసిపల్ వైస్ చైర్మన్ అంజమ్మ శ్రీనివాస్ లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ మాట్లాడుతూ రామాయణం సృష్టికర్త వాల్మీకి మహర్షి విగ్రహ ఆవిష్కరణలో పాల్గొనడం తనఅదృష్టమని పేర్కొన్నారు. ఆవిష్కరణ కార్యక్రమం లో వాల్మీకి సంఘం ప్రతినిధులు పోలయ్య, కాశయ్య, రామాంజనేయులు, సాయి బాబా తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐ మాధవరావు ను కలిసిన బాబురావు




అగ్ని న్యూస్, మార్కాపురం: మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మోరబోయిన బాబూరావు,మాజీ ఎయంసీ చైర్మన్ చప్పిడి రామలింగయ్యలు ఎస్ఐ మాధవరావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కనకం నరసిం హారావు, తాతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి,పెరికే సుఖదేవ్,అంకాల రోశయ్య,వేంపాటి శ్రీకాంత్ రెడ్డి, దేవి రెడ్డి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

RK అగ్ని న్యూస్ The Power Of Truth

02 శుక్రవారం,ఫిబ్రవరి 2024

# తాటిపర్తి కి కలిసొచ్చిన దేవరాజు గట్టు...!





అగ్ని న్యూస్, పెద్దారవీడు: అసెంబ్లీ ఎన్నికలలో ఎర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ కు పెద్దారవీడు మండలం దేవరాజు గట్టు గ్రామానికి ప్రత్యేక అనుబంధం ఉంది..నియోజకవర్గ వైసిపి అభ్యర్థిగా తాటిపత్రి ని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రకటించిన తర్వాత మొట్టమొదటి సారిగా దేవరాజు గట్టు గ్రామంలో మండల కోఆప్షన్ సభ్యులు షేక్ బుజ్జి ఆధ్వర్యంలో భారీబైక్ ర్యాలీ నిర్వహించి క్రేన్ ద్వారా భారీ గజమాల తో గ్రామస్తులు, పార్టీ నాయకులు, అభిమానులు స్వాగతం పలికారు. ప్రస్తుతం పార్టీ కార్యాలయమును దేవరాజు గట్టు గ్రామంలో ప్రారంభించడానికి వచ్చిన చంద్రశేఖర్ కు వైయస్సార్ పార్టీ క్యాడర్ భారీ స్వాగతం పలకడంతో మరోసారి కార్యకర్తల్లో జోష్ పునరావృతమైంది.. మార్కాపురం నియోజకవర్గం నుంచి ఎర్రగొండపాలెం నియోజకవర్గానికి అడుగు పెట్టాలంటే మొట్టమొదట దేవరాజు గట్టు గ్రామం వస్తుండడంతో పార్టీ కార్యాలయాన్ని గ్రామంలోని అందరూ నాయకులు కలిసి ఇక్కడ ప్రారంభించి కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని చంద్రశేఖర్ నిర్ణయించారు.అందులో భాగంగా దేవరాజు గట్టు గ్రామంలో కార్యకర్తల సమక్షంలో పార్టీ కార్యాలయాన్ని తాటిపర్తి చంద్రశేఖర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా తాటిపత్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ నా మొట్టమొదటి ప్రచార కార్యక్రమం దేవరాజు గట్టు నుండే మొదలైందని , ఈ గ్రామ, మండల ప్రజల ఆదరణ అభిమానాలు వెలకట్టలేనివని,మీరందరూ ఐక్యంగా పనిచేసి రాష్ట్రానికి జగన్ ను, ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో నన్ను ఆదరించాలని అత్యధిక మెజార్టీతో గెలిపియాలని ఆయన కోరారు.. దేవరాజు గట్టు పార్టీ కార్యాలయం ఇంకా మండల ప్రజా సమస్యల కోసమే పాటుపడుతుందని , వైసీపీ ప్రభుత్వంలో నాయకులు ఆర్థికంగా నష్టపోయి ప్రజలకు సేవ చేశారని, అదే టిడిపి ప్రభుత్వంలో దీనికి భిన్నంగా ఉంటుంది అన్నారు..ఈ కార్యక్రమంలో స్టేట్ ఇరిగేషన్ డైరెక్టర్ దుగ్గెంపూడి వెంకట్ రెడ్డి, జడ్పిటిసి ఏరువ చలమారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య, వైస్ ఎంపీపీ గుండా రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, కోఆప్షన్ సభ్యులు షేక్ బుజ్జి, మండల వైసీపీ నాయకులు వల్లెల ఈశ్వర్ రెడ్డి, నంది రెడ్డి రఘునాథరెడ్డి, గ్రామ వైసిపి నాయకులు షేక్. జైలుద్దీన్, బట్టగిరి రామకృష్ణారెడ్డి, బట్టగిరి రామిరెడ్డి, బట్టగిరి వెంకటరామిరెడ్డి, డీలర్ మెట్టు భాస్కర్ రెడ్డి, సర్పంచులు ,ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

---

# మీ అన్నా రాంబాబు ను.. అక్కున చేర్చుకోండి



## మీ ఇంటివాడిగా అన్నా ....

అగ్ని న్యూస్,మార్కాపురం: నేను మీ అన్నా రాంబాబును మీ ఇంటివాడిగా నన్ను అక్కున చేర్చుకోండి అంటూ గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త అన్నా రాంబాబు వ్యాఖ్యానించారు. గురువారం సాయంత్రం స్థానిక సెవెన్ హిల్స్‌లో మార్కాపురం పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగించారు. మార్కాపురం పట్టణ అభివృద్ధికి నియోజకవర్గ అభివృద్ధికి తాను ఎల్లవేళలా సిద్ధంగా ఉంటానని తన పట్ల ఆదరాభిమానాలు చూపించి వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్ ఇస్మాయిల్, చాతరాజుపల్లి అంజమ్మ శ్రీనివాస్, ఏం సి చైర్మన్ షంషీర్ ఆలీబేగ్, మాజీ చైర్మన్ లు గుంటక సుబ్బారెడ్డి, గొలమారు శ్రీనివాసరెడ్డి, మాజీ మునిసిపల్ చైర్మన్ మీరావలి తదితరులు పాల్గొన్నారు.







# శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి వారి

# రథసప్తమి

## మహోత్సవ ఆహ్వానం



ఉదయం గం॥5-30 నుండి గం॥ 7-00 ల వరకు

**సూర్యప్రభ వాహనము**



ఉదయం గం॥9-00 ల నుండి గం॥ 10-00 ల వరకు

**శేష వాహనము**



ఉదయం గం॥ 11-00 ల నుండి గం॥ 12-00 ల వరకు

**గరుడ వాహనము**



రజిత రథం

సప్తవాహనాలలో మాడా వీధులలో విహరించే
స్వామి వారిని దర్శించి తరించండి



మధ్యాహ్నం గం॥1-00 నుండి గం॥ 2-00 ల వరకు

**హనుమంత వాహనము**



మధ్యాహ్నం గం॥2-00 నుండి గం॥ 3-00 ల వరకు

**చక్రస్నానము**



మధ్యాహ్నం గం॥ 3-00 నుండి గం॥ 4-00 ల వరకు

**కల్పవృక్ష వాహనము**



రాత్రి గం॥ 8-00 నుండి గం॥ 10-00 ల వరకు

**చంద్రప్రభ వాహనము**





**శ్రీ యక్కలి కాశీవిశ్వనాధం , శ్రీమతి బాలసులోచన**

అధ్యక్షులు : రథసప్తమి సేవా సంఘం

మాజీ ట్రస్టు బోర్డు ఛైర్మన్ : శ్రీ లక్ష్మీచెన్నకేశవస్వామివారి దేవస్థానం, మార్కాపురం

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)